## కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలుపతం..



కొడకండ్ల, నవంబర్ 27 : ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని కాంగ్రెసోళ్లు అంటున్నరు. ధరణి కాదు వాళ్లనే బంగాళాఖాతంలో కలుపుతామని ప్రజలు అంటున్నరు. ఇగ ఈ ఎన్నికల తర్వాత వాళ్లు కనిపించరు. దళారుల రాజ్యం తెద్దామనే కాంగ్రెసోళ్లు అనుకుంటున్నరు. వీళ్ల కుట్రలు నడవవు. ఈ ప్రాంత ప్రజలు చాలా తెలివి ఉన్నోళ్లు. గట్టిగనే వాతలు పెట్టబోతున్నరు. బీఆర్‌ఎస్ సర్కారు వచ్చినంక ఆఫీసుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగే పని తప్పింది. గింత మంచిగ చేసిన కేసీఆర్‌ను ఎందుకు కాదనుకుంటం. కాంగ్రెసోళ్ల కు గట్టిగా బుద్ధి చెప్పుడే. మంచి చేసినోళ్లనే ప్రజలు కావాలనుకుంటరు. ప్రజలకు మంచి చేసుడంటే కేసీఆర్ సారు ఒక్కరితోనే అయితది. ఆయన ఏం జేసినా ఆలోచించే చేస్తరు.

*- చిత్తలూరి వెంకటయ్య, నర్సింగాపురం, కొడకండ్ల, రైతు*

## కాంగ్రెస్ పార్టీ వద్దు.. వాళ్ల కరెంటూ వద్దు..



దేవరుప్పుల, నవంబర్ 27 : పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రస్తావన ఎందుకు. వాళ్ల కరెంటు మనకెందుకు. మన ఉద్యమ నేత కేసీఆర్ అన్ని సౌలతులు కల్పించి వ్యవసాయం పచ్చగ చేశారు. మళ్లీ కాంగ్రెస్ పాలన తెలంగాణల ఎవరు కోరుకుంటుండ్రు. రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటూ వద్దు, 10హెచ్‌పీ మోటరూ వద్దు. సక్కదనంగ 24గంటల కరెంటు, మోటరు పైపునిండా నీళ్లు పోస్తుంటె, పంటలు చీమల పుట్టల తీరుగ పండుతున్నయ్. ధాన్యం కూడా ఊళ్లనే కొంటుండ్రు, మన ఖాతాలనే పైసల్ పడుతున్నయ్. ఏ రైతు కాంగ్రెస్ కావాలంటుండు. మాయదారి సోషల్ మీడియా, దొంగ యూట్యూబ్ ఛానళ్లలో పొద్దుబోక ప్రచారం చేస్తుండ్రు, 3తారీఖు చూడండి అవన్ని మూసుకుంటయ్.

*- ఇంటి మల్లారెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు, రైతు, నీర్మాల, దేవరుప్పల మండలం*



# అభివృద్ధికి కేరాఫ్ దయాకర్‌రావు

- ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం

తొర్రూరు, నవంబర్ 27 : అభివృద్ధికి కేరాఫ్‌గా ఎర్రబెల్లి దయాకర్‌రావు నిలిచారని ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు గెలుపు కోరుతూ ఆమె సోమవారం తొర్రూరులోని సమీకృత మార్కెట్‌లో, మండలంలోని పోలెపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్‌రావు అంటే ఎవరో తెలుసని, కాంగ్రెస్ అభ్యర్థి గురించి అయితే డబ్బులు తీసుకునే నాయకులకు మాత్రమే తెలుసని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఎన్ని డబ్బులు చల్లినా దయాకర్‌రావు మీద ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మాత్రం కొనలేరన్నారు. ఎలాంటి అవినీతి మచ్చ లేని ఎర్రబెల్లి దయాకర్‌రావును మరోసారి గెలిపించుకోవాలని ఆమె కోరారు.



సమీకృత మార్కెట్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న ఉషాదయాకర్‌రావు



దేవరుప్పుల : చినమడూరులో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ సుజాత

### హరిపిరాలలో ఇంటింటా ప్రచారం..

తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామంలో సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో గ్రామ సర్పంచ్ మమతారెడ్డి, రైతు కో-ఆర్డినేటర్, సీనియర్ నాయకులు సురేశ్ చందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండ వెం కన్న, మహిళా అధ్యక్షురాలు ఎస్‌కే రేష్మ పాల్గొన్నారు.

### గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచారం

దేవరుప్పుల : దేవరుప్పుల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. మంత్రి ఎర్రబెల్లి గెలుపును కాంక్షిస్తూ బీ ఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. చి నమడూరు, కడవెండి, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి, దేవరు ప్పుల, కామారెడ్డిగూడెం, పెదమడూరు, నీర్మాల గ్రామా ల్లో సోమవారం ప్రచారం కొనసాగింది. భారీగా కార్యకర్త లు తరలిరాగా ర్యాలీ నిర్వహించారు.

### కడవెండి దళితులంతా బీఆర్‌ఎస్ పక్షమే..

దేవరుప్పుల : కడవెండి ఎస్సీకాలనీలోని దళితులు మంత్రి దయాకర్‌రావుకు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటేస్తామని ప్రకటించారు. సోమవారం బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి మరోసారి విజయఢంకా మోగిస్తారని అన్నారు. కార్యక్రమంలో మండల టీం జోగు సోమనర్సయ్య, మేడ సోమనర్సయ్య, జేరిపోతుల సాయిలు, కడవెండి గ్రామ రైతు బంధు గ్రామ కోఆర్డినేటర్ లీనా రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మహేశ్, రత్నాకర్‌రెడ్డి, బాషిపాక అంజయ్య, చిన్న భిక్షమయ్య, పెద్ద భిక్షమయ్య, మాజీ సర్పంచ్ పడమటింటి కొంరయ్య ఉన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరికలు..

దేవరుప్పుల మండలంలోని చినమడూరుకు చెందిన కాంగ్రెస్ యువత సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ మండల నాయకుడు చామల విక్రంరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ సమక్షంలో యూత్ నాయకులు పల్లె నరేశ్, కోల కార్తీక్, గుర్రం కుమార్ పార్టీలో చేరారు.

### మంత్రి ఎర్రబెల్లికి పెద్దతండా మద్దతు..

పాలకుర్తి : అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పని చేసే పాలకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సోమవారం మండలంలోని కొండాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దతండా గ్రామస్తులు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. సోమవారం వారు మంత్రి ఎర్రబెల్లిని కలిసి మద్దతు తెలిపారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రకటించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని తెలిపారు. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి, సంక్షేమానికి కేసీఆర్ కృషి చేశారన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదని ఎద్దేవా చేశారు.



మాట్లాడుతున్న ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్‌నాయక్

### 'ఎర్రబెల్లి'తోనే పాలకుర్తి అభివృద్ధి..

పాలకుర్తి : పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోనే సాధ్యమని గిరిజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆర్టీఐ మాజీ కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్‌నాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లికి గిరిజన సంక్షేమ సంఘం మద్దతుగా ఉంటుందన్నారు. ఎస్టీ వర్గీకరణ చేస్తామని టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని చూశాడన్నారు. ప్రతి ఒక్కరూ దయాకర్‌రావుకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గిరిజన సంక్షేమ రాష్ట్ర కోఆర్డినేటర్ సురేశ్‌నాయక్, మురళీకృష్ణ, శ్రీనివాస్‌నాయక్, మహేందర్‌నాయక్, భిక్షపతి, శ్రీనివాస్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

### సొంతగూటికి చేరిన నాయకులు

రాయపర్తి, నవంబర్ 27 : మండలంలోని మురిపిరాల గ్రామానికి చెందిన పలువురు సోమవారం మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో సొంతగూటికి చేరారు. ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు మాజీ సభ్యుడు సారయ్య తిరిగి మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బాలునాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు భూక్యా నారంగి, సందీప్ బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు, మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, పూస మధు, గబ్బెట బాబు, ఎంపీటీసీ భూక్యా గోవింద్‌నాయక్, సర్పంచ్ బానోత్ జగన్, భూక్యా వెంకన్న, ఉపసర్పంచ్ రూపుసింగ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

రాయపర్తి, నవంబర్ 27 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పోలింగ్ కేంద్రాన్ని గిరిధవర్ కొయ్యాడ చంద్రమోహన్ ఆధ్వర్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బెట్టపల్లి రాకేశ్‌కుమార్, బిల్ కలెక్టర్ కారుపోతుల రామచంద్రయ్య, కొండేటి రాజు ఉన్నారు.



ప్రచారం చేస్తున్న సర్పంచ్ శోభ, ఎంపీటీసీ సబిత, బీఆర్‌ఎస్ నాయకులు

### ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉంది

పెద్దవంగర, నవంబర్ 27 : ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్ పార్టీకే ఉందని, మంత్రి దయాకర్‌రావు అధిక మెజార్టీతో గెలువడం ఖాయమని సర్పంచ్ గాజుల శోభ, ఎంపీటీసీ ఎర్ర సబిత అన్నారు. సోమవారం మండలంలోని కొరిపెల్లి గ్రామంలో స్థానిక బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి వారు ఇంటింటా ప్రచారం చేపట్టారు. మంత్రి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జ్ఞానేశ్వరచారి, నవీన్‌కుమార్, యాకూబ్, చిరంజీవి, ఊహ, దాసు(రమేశ్), శ్యాం పాల్గొన్నారు.

# నవ తెలంగాణ సృష్టికర్త సీఎం కేసీఆర్

- పాలకుర్తి అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి
- దయాకర్‌రావుకు ఎన్నారైల మద్దతు

పాలకుర్తి, నవంబర్ 27 : నవ తెలంగాణ సృష్టికర్త సీఎం కేసీఆర్ అని, పాలకుర్తి అభివృద్ధి ప్రదాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అని, వారికి ప్రతి ఒక్కరూ అండగా నిలువాలని ఎన్నారై, తెలంగాణ రాష్ట్ర ఫిలిం కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుర్మాచలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు ఎట్లా ఉండేది..? తెలంగాణ వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇప్పుడు ఎట్లా ఉందో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. విజన్ ఉన్న వక్తి కేసీఆర్ అని, నిత్యం ప్రజల మధ్య ఉండే నేత దయన్న అని, వారికి అండగా నిలువాలన్నారు. చుట్టపు చూపుగా వచ్చే ఎన్నారై అభ్యర్థులు అవసరం లేదన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే నేత, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే దయన్నను గెలిపించాలని కోరారు. ఎన్నారైలంతా దయాకర్‌రావుకు భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎన్నారైలు ఆబోతు మధుయాదవ్, నవీన్‌రెడ్డి, రావారపు సతీశ్, ఇస్సాంపల్లి రమేశ్, లక్ష్మారెడ్డి, ప్రవీణ్, పంతుల గణేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



పాలకుర్తి: పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎన్నారై అనిల్‌కుర్మా చలం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి

### రేవంత్‌రెడ్డి కబంధహస్తాల్లో కాంగ్రెస్ బందీ

**బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి**

దేవరుప్పుల : దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో సీనియర్లను కాదని రేవంత్‌రెడ్డికి పీసీసీ ఇవ్వడంతో ఆయన కబంధ హస్తాల్లో ఆ పార్టీ బందీగా ఉందని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఎన్‌ఆర్‌ఐ సెల్ అధ్యక్షుడిగా పనిచేసిన తనను కాదని, అమెరికా పౌరురాలు ఝాన్సీరెడ్డికి టికెట్ అమ్ముకున్న చరిత్ర రేవంత్‌రెడ్డికి ఉందని ఆరోపించారు. ఝాన్సీరెడ్డికి దేశ పౌరసత్వం రాకపోవడంతో ఎలాంటి రాజకీయ చరిత్ర లేని ఆమె కోడలు యశస్వినీరెడ్డికి టికెట్ ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ తనను కాదని యశస్వినీరెడ్డికి ఇవ్వడంతో తీవ్ర మనస్తాపానికి గురైన తాను కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. అమెరికా డబ్బుల మూటలతో గెలవాలనే వారి తలంపునకు ఓటర్లు చెక్ పెడతారన్నారు. అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు నీలారపు వెంకన్న, కాసాని ఎర్రయ్య ఉన్నారు.